# భేదం

శ్రీ దాశరథి నరసింహారావు

"ఏమండీ, అలాగ పడుకున్నారేం? ముసుగు బిగించుకొని మరీను"

"................................"

"ఎప్పుడూ అలిగితే ఎలాగండీ మరి?"

"................................"

"భోజనంకూడా మానేసి మరీ పడుకున్నారే. అంతకోపం దేనికి?"

"................................"

"అంత తప్పు నేనేంచేశాను? కోపం అంతా నామీదేనా?"

అని బోర్లాపడుకున్న రఘుపతిని. అతని భార్య యెంత లాలించి అడిగినా పాపమతను కారణం చెప్పటంలేదు. ఆమెకూడా కొంత తడవూరుకొని, అతని మనోగతాన్ని గ్రహించినట్లు తలనూపి యీసారి మరల ఉపక్రమించింది అతని యలుకతీర్చ డానికి. మెల్లగా మృదువుగావున్న తన రెండు చేతులతోను అతని తలపైనున్న చేతులను తీసి పౌర్ణమినాటి చంద్రుని ధిక్కరించే తన ముఖమును అతని ముఖం దగ్గరకుచేర్చి చెదిరిపోయిన అతని కురులను సర్దుతూ, "మీ రెందుకిలాగు కించపడు తున్నారో నాకు తెలుసులెండి" అన్నది.

"................................"

"పోనీ కావల్సింది మీకిస్తే లేచిభోంచేస్తారా?"

"................................"

"ఇదిగో మీకు కావల్సింది చెప్పనా!" అని ఆమె తన ముఖమును అతని ముఖాని కానించింది.

"చెప్పు."

"అమ్మా! ఇప్పటికి నోరు విడింది. సంతకము చేసిన చెక్కు!"

తన మనోగతాన్ని తెలిసికున్న ఆమె తెలివికి రఘుపతి సంతోషించి అవునన్నట్లు చూశాడు.

"మీకెంత యిమ్మంటే అంతా యిస్తాను. డబ్బుకు మీరేమీ భయపడకండి"

"................................"

"కాని ప్రతీదానికి మీ రిలాగు చెయ్యడం బాగుందా?"

"................................"

"మీ ఆరోగ్యాన్ని, మీ సౌభాగ్యాన్ని కూడా మీరు పాడుచేసుకుంటున్నారు. మీ తల్లీ తండ్రి కూడా మీకు మంచి చెడ్డలు చెప్పడానికిలేదు. నా భారం అంతా మీమీదఉంది. మీ భారం అంతా నామీదఉంది. అంతేగాని మిమ్మల్ని దండించడా నికిగాని మరి దేనికిగాని నా కర్హతలేదు. యోగ్యులు చదువుకున్నవారు, విశేషించి మీరే యితరులకు చెప్పవల్సింది. కొరగానివాళ్ళు మీయవ్వన మాధుర్యాన్ని, (విశేషించి డబ్బుతీసుకొని) అనుభవించటం నాలాంటి కట్టుకున్న భార్యకు నమ్మతమే అంటారా? నా దగ్గరఉన్న లక్షరూపాయిలు మీకు కావలిస్తే యిచ్చేస్తానుగాని—మీరు నాపై దయయుంచి, దానినుండి మాత్రం విరమించండి. మీ విజ్ఞానాన్ని గౌరవాన్ని, ఆరోగ్యాన్ని, పాడుచేసుకోకండి. అని సీత ప్రబోధించి అతనిచేతికి 1000 రూ చెక్కు యిచ్చింది. అతడు ఆనాడు తన భార్య యిచ్చిన చెక్కుకు సంతోషించాలో నామెకు చేస్తున్న అన్యాయానికి విచారించాలో తెలుసుకోలేకుండా ఉన్నాడు.

*   *   *

అంత రాత్రప్పుడు అలాగే భార్య నొంటరిగా వొదిలి ఊహించరాని గ్రహించరాని, నిగ్రహించరాని సౌఖ్యాన్ని వూహింపజేస్తూ మేడమెట్లు దిగిపోయాడు. ఇంక సీత మేడమీదనుంచి కళ్ళనిండా బాష్పబిందువులు నింపి వెళ్తూన్న మోటారు సైకిలు శబ్దం వినబడునంతవరకూ ఉంది. మౌనంతో తన యిలవేల్పును ప్రార్థిస్తూంది.

*   *   *

తిలకం పమిట సర్దుకుంటూ అద్దంముందు నిలబడి నలిగిపోయిన తన బట్టలను సర్దుకుంటుంది, నలిగిపోయిన యౌవనము స్పష్టంగా కనబడతూంది. ఇంతలో మోటారు సైకిలు ఆగినశబ్దం. తిలకం దడదడకొట్టుకుంటున్న గుండెలతో గుమ్మములో తయారు. పేట్రోల్ కట్టకుండా సైకిలు దిగి చక్కా వచ్చాడు రఘు. మామ్మూలు ప్రకారం తిలకం అతని చెయ్యి పట్టుకొని లోపలికి ఆహ్వానించింది. ఇద్దరూ రెండు కుర్చీలమీద కూర్చున్నారు. రఘుపతి చింత నిప్పులలాగు మెరుస్తున్న కళ్ళను విప్పారిచూసి సంభాషణకు ఉపక్రమించాడు.

రఘు:—రాణీగారు అలసిపోయినట్లున్నారు. ఇంక నేనుండడము భావ్యము కాదనుకుంటాను.

తి:—మాటలధోరణి క్రొత్త పంథాలో నడిపిస్తున్నారు. యీవేళ ఏమిటికథ!

ర:—నామాటలు, నీచేతలు క్రొత్త పంథాని త్రొక్కుతున్నాయి. అయితే నీ ఉద్దేశం?

తి:—ఆ వ్యంగ్యము నాకుతెలీదు. ఏదో మీరు కోపంగా ఉన్నట్లున్నది.

ర:—మీ వృత్తికి నువ్వు వ్యతిరిక్తంగా తిరుగుతన్నవాళ్ళు పాపంచేస్తున్నా మనుకున్నాను. కాని యివేళ జరిగిన సంఘటననుబట్టి పణ్యమేచేస్తున్నందుకు సంతోషం. నేను నువ్వు నాకిచ్చిన ప్రత్యేక సౌఖ్యంకోసం నువ్వు కోరిన ధనంయిచ్చాను. నీ బంధనలకు లోబడ్డాను. నా కాలాన్ని నీ అధీనంచేసాను. కట్టుకున్న భార్యకి ద్రోహంచేశాను. దాని డబ్బుతో నీవద్ద సౌఖ్యం కొనుకున్నాను. నన్ను 50 వేలు దారపోసి, వరకట్నం చెల్లించి, నన్ను కొనుకున్న నా భార్యా సౌఖ్యాన్ని మాయకుబలిదానంచేశాను. నీకు తృప్తి. నీకుశాంతి, నీకు రక్తి. నీకు భక్తి. నామీద నున్న బలవంతాన డబ్బుచే లోబరుచుకోవడం నా కిష్టం లేదు. నాకు నీకు Agreement లేదు. నీకు నాకూఉన్న కంట్రాక్టును ప్రతినెలా రిన్యూ చేయించేవాడ్ని. ఈవేలతో యీనెల, నీముఖకళ, నాకు వదిలిపోతున్నాయి. ఇదిగో యీనెల డబ్బు. ఇందాక నాకు కనిపించిన నీ ప్రియుని పేరు." గుడ్‌బై మేడమీదనున్న సీతకి యిలవేల్పు ! న్నత చే కూర్చింది.